# కర్నూలు | నంద్యాల వార్త

9 జూలై 2025 | బుధవారం | పేజీలు 4


## చంద్రబాబు తోనే సుపరిపాలన సాధ్యం..!

### ఇచ్చిన మాట ప్రకారంపథకాల అమలు చేస్తున్నాం : టిడిపి ఇంచార్జ్ రాఘువేంద్ర రెడ్డి

**పెద్దకడబూరు జూలై 8 ప్రభాతవార్త :** సీఎం చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమవుతుందని ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘువేంద్ర రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలో కంబదహాల్, జాలవాడి గ్రామాల్లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవరమాకాంత్ రెడ్డి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నలతో కలిసి పాల్గొన్నారు ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందించారు సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడారు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందజేశారు అలాగే కంబదహాల్ గ్రామంలో రైతుల పొలాల్లో కొబ్బరి మొక్కలను నాటారు పండ్ల మొక్కలు పంపిణీ పై ఎంపీడీవో ప్రభావతి యు ఆర్ డి జయరాముడు ఏపీడి లోకేశ్వర్ ఏపీవో చంద్రశేఖర్లతో మాట్లాడారు ప్రతి రైతుకు



మొక్కలు అందించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సహకారం అందించాలని కోరారు జాలవాడి గ్రామంలో విద్యార్థులతో కొంతసేపు మాట్లాడి పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రభుత్వం అందిస్తున్న విద్య కానకిట్ల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోడిగుడ్లు ఏసేపు హనుమంత రెడ్డి విజయ్ కుమార్ కందహాల్ టిడిపి యువ నాయకులు మురళి కృష్ణ కల్లుమునెప్ప నరసింహారెడ్డి మల్దకల్ మధు రవి రామాంజిని జాలవాడి టిడిపి నాయకులు ముక్కన్నా కమ్మగిరి శీను ముని రంగన్న భీమ శాంతిరాజు వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాబు ష్యూరిటి.. మోసం గ్యారెంటి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళాలి

**నందికొట్కూరు, 8, ప్రభాతవార్త:** సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని బాబు ష్యూరిటి.. మోసం గ్యారెంటీ అనే కార్యాక్రమాన్ని వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రజలలోకి తీసుకెళ్ళాలని వైయస్సార్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్తానిక చాముండీ ఫంక్షన్ హాల్ నందు నందికొట్కూరు నియోజకవర్గం సమన్వయకర్త డా.దారాసుదీర్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి వైసిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముందుగా బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ అని ముద్రించిన కరత్రాలను విడుదల చేశారు.ఈ సంధర్భంగా కాటసాని మాట్లాడుతు చంద్రబాబు హామీ ఇచ్చిన మోసపూరిత హామీలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదనే కార్యక్రమాన్ని ప్రతి వార్డు, మండల స్థాయి, గ్రామస్థాయిలో ప్రజలకు ఇంటింటికి వెళ్ళి వివరించాలని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రజల కోసం, పార్టీ కోసం మరోసారి వై.ఎస్.జగన్‌మోహాన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రతి కార్యకర్త సైనికుడిగా కృషి చేయాలన్నారు. అనంతరం డా.దారాసుధీర్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఏడాది కాలంలో ప్రజలకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, సంపద సృష్టిస్తామని చెప్పి ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి సి.ఎం. చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేసి గద్దెనెక్కడని వీటిని ప్రజలలోకి తీసుకెళ్ళి వివరిస్తామని 2029 బాబు ఓటమే లక్ష్యంగా అందరం కలిసి కృషి చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, ఎమ్మెల్సీలు కల్పలతారెడ్డి, ఇషాక్‌బాష, వైకాపా జడ్పీటిసీలలు, ఎం.పి.పి.లు, సర్పంచులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సాగర్‌కు పరుగులిడుతున్న.. గంగమ్మ..!

## శ్రీశైలం డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచిన ముఖ్యమంత్రి

**శ్రీశైలం జలశయం అంటేనే గుర్తుకు వచ్చేది భహుళార్ధసాదక ప్రాజెక్టుగా పేరొందింది.ఈప్రాజెక్టు ప్రజల దాహర్దిని తీర్చేందుకు,పంటపోలాలకు సాగునీటికి,జలవిధ్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మించబడింది.ఈక్రమంలోనే జలశయంకు ఎగువన ఉన్నా ప్రాజెక్టుల ద్వారా అత్యధిక క్యూసెక్కుల వరద నీరు వచ్చిచేరుతుండడంతో మంగళవారంనాడు ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హెలిక్యాప్టర్ ద్వారా సుండిపెంట హెలిప్యాడ్ వద్దకు 12 గంటలకు చేరుకోని అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా శ్రీశైల మల్లన్న ఆలయం వద్దకు 12.40 నిమిషములకు చేరుకోని ప్రత్యేక పూజలు చేసుకోని శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.అనంతరం డ్యాం వద్దకు 2.10 నిమిషములకు చేరుకోని రిజర్వయర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీశైలం రెడియల్ నాలుగు క్రస్ట్‌గేట్లను,6,7,8,11 నెంబర్ కలిగిన గేట్లను ఓకోక్కటి 10 అడుగుల ఎత్తు మేరకు తెరచి దిగువ నాగార్జున సాగర్‌కు నాలుగు గేట్ల గుండా 1,06,976 క్యూసెక్కుల నీటిని విడుదల చేసే ప్రక్రియ కోనసాగించారు.**



**శ్రీశైలంప్రాజెక్టు,జులై08, ప్రభాతవార్త** కృష్ణమ్మ పరుగుపరుగున శ్రీశైలం రిజర్వాయర్‌కు తరలివచ్చింది. అత్యదిక క్యూసెక్కుల నీటితో జలశయం తోనికిసులాడు తుంది. ఈ గంగమ్మ తోనుకులతో జలశయం నిండుకుండలా మారి జలకళను సంతరించు కుంది. వచ్చిచేరుతున్న వరద నీటిని జలశయం ఇంజనీర్లు అంచనవేస్తు డ్యాం గరిష్ట స్థాయి మట్టంకు చేరువలో ఉండగానే ఏపి ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు చేతుల మీదుగా, జలవన రులశాఖ మంత్రి నిమ్మల రాయనా యుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, ఎంపి బైరెడ్డి శభరి, ఫరూక్, శ్రీశైలం నియే జకవర్గం ఏమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మ, భూమా అఖిల ప్రియ, నందికోట్కురు ఏమ్మేల్యే గిత్తా జయసూర్య, నంద్యాల జిల్లా కలేక్టర్ రాజాకుమారి ఘనియా, జెసి విష్ణు చరణ్, జలాశయం ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి, ఇంజనీర్లు తదితరులు జలశయం వద్దకు చేరుకోని క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేసే ప్రక్రియ చేప్పట్టారు. క్రస్ట్‌గేట్లను తేరచే ముందు డ్యాంలో ముందస్తుగా దిగువ ప్రాంతాంలో ఉన్న మత్యకారు లను అప్రమత్తం చేసేందుకు సైరన్‌లో మొగించారు జలశయం ఇంజనీర్లు. తదుపరి జలశయం ఇంజనీర్లు డ్యాం వద్దకు చేరుకోని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు జలశయం వద్ద గంగమ్మ తల్లికి వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి హారతులు ఇచ్చారు. తదనంతరం కృష్ణమ్మకు పూలు, సారె, రవిక, కుంకుమ, పసుపు, గాజులు, తదితర వంటివి వాయనం అందించారు. ఈ నేపధ్యాం లోనే...

•వివరాలు 2లో









## గగనతల ఏరియల్ సర్వేలో ముఖ్యమంత్రి

### : శ్రీశైలం డ్యాంను పరిశీలించిన ముఖ్యమంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు, జులై08, ప్రభాతవార్త** ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మంగళవారంనాడు శ్రీశైలం డ్యాంను హెలిక్యాప్టర్ ఏరియల్ సర్వేలో శ్రీశైలం డ్యాంను గగనతలం నుండి తీక్షణంగా వీక్షించారు.శ్రీశైలం జలాశయం నిండడంతో డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరిచి నీటిని విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీశైలం వచ్చారు.ముందుగా ఆయన గగనతలం నుండి హెలిక్యాప్టర్ నుండి డ్యాం స్థితిగతులను పరిశీలించి తమ చరవాణీలో రికార్డు చేసారు.తదుపరి సుండిపెంట హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ మంత్రులు, ఏమ్మేల్యేలు, కలేక్టర్, జేసి, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసారు.అక్కడి నుండి రోడ్డు మార్గంన శ్రీశైల మల్లన్నదర్శనంకు వెళ్లారు.అక్కడ పూజల అనంతరం శ్రీశైలం డ్యాం వద్దకు చేరుకోని ప్రత్యేక పూజలు,వాయనం అందించి నాలుగు రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి దిగువసాగర్‌కు నీటిని విడుదల చేయడం జరిగింది.అక్కడ నుండి సుండిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక,జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.ముగింపు అనంతరం సుండిపెంట హెలిపా ్యడ్ వద్దకు చేరుకోని తిరుగు పయన ం



## శ్రీశైలం మల్లన్న దర్శించుకున్న.. ముఖ్యమంత్రి చంద్రబాబు





**శ్రీశైలంప్రాజెక్టు, జులై08, ప్రభాతవార్త :** అష్టదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలక్షేత్రంను మంగళ వారం నాడు ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా ఆయన హేలిక్యాప్టర్‌లో సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకున్నారు.అక్కడ బారి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, బీ.సి జనార్ధన్‌రెడ్డి, ఎన్.ఎం.డి. ఫరూక్,ఎంపి బైరెడ్డి శబారి,శ్రీశైలం ఏమ్మేల్యే బుడ్డారాజశేఖంరెడ్డి, నంద్యాల జిల్లా కలేక్టర్ రాజా కుమారి ఘనియా, దేవదాయశాఖ సేక్రటరి వినయ్‌చంద్,కమీషనర్ రామచంద్రమొహన్,జిల్లా ఎస్పి ఆధిరాజ్‌సింగ్ రాణా,జెసి విష్ణుచరణ్, తదితరులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.తదుపరి అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా శ్రీశైలం మల్లన్న ఆలయం వద్దకు 12.40గంటలకు చేరుకున్నారు.అక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆలయ సంప్రదాయంను అనుసరించి ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు.తదుపరి అర్చకస్వాములు పూర్ణకుంభంతో,వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్థం ఆలయంలోకి తీసుకుపోయారు.ఆలయంలోని ప్రధమంగా రత్నగర్భగణపతిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు.తదుపరి శ్రీశైల మల్లికార్జునస్వామిని, భ్రమరాంబాదేవిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈక్రమంలోనే ఆలయంలోని రుద్రహోమం,పూర్ణహుతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గోన్నారు.అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండితులు వేధాశీర్వచనాలు వల్లించగా అలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసారు.తదుపరి శ్రీశైలం ఏమ్మేల్యే బుడ్డారాజశేఖం రెడ్డి, దేవదాయశాఖ సేక్రటరి వినయ్‌చంద్,కమీషనర్ రామచంద్రమొహన్, శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు శ్రీస్వామివార్ల శేషవస్త్రంతో

# పేరెంట్స్ టీచర్స్ మీట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి..

**: తల్లికి వందనంపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి..**

**: పి4 పాలసీ అమలుకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలి**

**కర్నూలు, జూలై 8, ప్రభాతవార్త :** ఈ నెల 10 వ తేదీన జిల్లాలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 ను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం పి 4 పాలసీ, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్,తల్లికి వందనం, పి ఎం సూర్య ఘర్, ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్యం, బీఎల్వో లకు ట్రైనింగ్ అంశాల పై సబ్ కలెక్టర్,ఆర్డీవోలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు,, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు,మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు.. ప్రజా ప్రతినిధులకు, తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు అందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. కార్యక్రమానికి సంబంధించి అప్రూవల్ బ్యాక్ డ్రాప్ వస్తుందని, దానిని మాత్రమే కార్యక్రమంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..విద్యార్థులకు యూనిఫామ్స్, మొక్కలు, హోలిస్టిక్ కార్డ్స్ అన్నీ రేపు మధ్యాహ్నం లోపు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు అందేలా చూడాలని కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.. మధ్యాహ్న భోజనం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, కళాశాలలు, పాఠశాల ల సుందరీకరణ, షామియానా తదితర ఏర్పాట్లను చేయాలని, ఎక్కడా,



ఎలాంటి లోపం లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పలు మండలాల ఎంపీడీవోలతో మాట్లాడి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.. తల్లికి వందనం పథకం అమల్లో భాగంగా ఆధార్ నమోదులో పొరపాట్లు రేషన్ కార్డులు, భూమికి సంబంధించిన సమస్యలపై వాళ్ల ఫిర్యాదులు వచ్చాయని వీటిని రేపు సాయంత్రం లోపు పరిష్కరించాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు.. తల్లికి వందనం పథకం కింద అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకూడదని కలెక్టర్ పేర్కొన్నారు..పి 4 పాలసీలో భాగంగా జిల్లాలో కు నిర్దేశించిన 50701 బంగారు కుటుంబా లను 10 రోజుల్లోపు లోపు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఇందుకోసం గ్రామ మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి, మార్గదర్శులను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బంగారు కుటుంబాలకు సాయం చేయడం అంటే ఆర్థికంగా అనే కాదని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడం, విద్యకు సంబంధించి గైడ్ చేయడం తదితర అంశాలు కూడా చేయవచ్చని కలెక్టర్ సూచించారు.. పారిశ్రామికవేత్తలు, చదువుకున్న వారు, బయట ఉన్నవారు, ఉద్యోగులు ఎవరైనా ముందుకు రావచ్చని, అలాంటివారిని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష ఎకరాల్లో.. హార్టికల్చర్ ప్లాంటేషన్

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జూలై 08, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకం కింద పేద రైతుల పొలాల్లో లక్ష ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ లక్ష్యం కాగా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల పెంపకం లక్ష్యం గా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ లో భాగంగా మంగళవారం కర్నూలు మండలంలోని రుద్రవరం గ్రామంలో ఖాసిం అనే రైతు పొలంలో జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే మామిడి మొక్కలను నాటారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 6 వేల ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల పెంపకం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని, అందులో భాగంగా తొలిరోజే కర్నూలు జిల్లాలో 1000 ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామన్నారు. వ్యవసాయ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో రైతులకు అధిక ఆదాయం సమకూరుతోందన్నారు. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 0.25 ఎకరాల నుంచి 5 ఎకరాల భూమి కలిగిన జాబ్ కార్డుదారులకు ఉద్యానవన పంటలు పెంచుకునేందుకు ఉపాధి హామీ కింది నిధులను మంజూరు చేస్తారన్నారు. ఆయా రైతుల పొలాల్లో వేసే మొక్కల రకాలను బట్టి రేటు, వాటికి వేసే ఎరువులు, నిర్వహణ వ్యయం తదితర ఖర్చులను ఉపాధి నిధుల నుంచి అందిస్తారని కలెక్టర్ తెలిపారు.

అనంతరం కలెక్టర్ మామిడి మొక్కలను నాటుతూ అక్కడే ఉన్న రైతు ఖాసిం తో మాట్లాడారు..ఎన్ని ఎకరాల పొలం ఉంది, ఇంతకు ముందు ఏమి పంటలు సాగు చేశారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు



చేస్తున్న పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు..ఈ సందర్భంగా రుద్రవరం గ్రామంలో శ్మశాన వాటిక కొరకు ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. వెంటనే ప్రభుత్వ స్థలం గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి వెంకటరమణయ్య, డ్వామా ఏపిడి పద్మావతి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, ఎంపిడిఓ రఘునాథ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి విగ్రహాల జోలికొస్తే తాటతీస్తాం..!

**: పడగొట్టిన చోటే .. నిలబెట్టాం..!**

**: ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు**

**: నూతన వైయస్సార్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి**

**పెద్దకడబూరు జూలై 8 ప్రభాతవార్త :** అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికార టిడిపి నాయకులు అరాచకాలు చేస్తే సహించమని మరోసారి వైయస్సార్ విగ్రహాల జోలికి వస్తే తాట తీస్తామని వైయస్సార్ విగ్రహాన్ని పడగొట్టిన చోటే మరో నూతన విగ్రహాన్ని నిలబెట్టామని తమ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని టిడిపి ఇంచార్జ్ రాఘువేందర్ రెడ్డి డబ్బులు ఇచ్చిన వారికే పనులు చేస్తున్నారని మంత్రాలయం ఎమ్మెల్యే వైబాల నాగిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు మంగళవారం మండల పరిధిలో బాపులదొడ్డి గ్రామంలో వైయస్సార్ 76వ జయంతి సందర్భంగా వైయస్సార్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు గతంలో ఇక్కడ ఉన్న వైయస్సార్ విగ్రహాన్ని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు అదే చోట ఎమ్మెల్యే మరో నూతన వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి అధికార పార్టీ నాయకుల అరాచకాలు ఎక్కువయాయని చేతనైతే ప్రజలకు మేలు చేయాలని అధికారం అడ్డుపెట్టుకొని ప్రజలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోమన్నారు. పార్టీలకు అతీతంగా అధికారులు ప్రజలకు పనులు చేయాలన్నారు టిడిపి ఇంచార్జ్ తనకు పోటీనే కాదని వచ్చే ఎన్నికల్లో టిడిపి తరఫున ఎవరు పోటీ చేసినా తాను మరోసారి 50వేల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బాపులదొడ్డి సర్పంచ్ చిన్న మాధవ వైసిపి నాయకులు మహదేవప్ప మూకారెడ్డి అయ్యప్ప వివిధ గ్రామాల నుంచి వచ్చిన వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## దివంగత డా.వైయస్ఆర్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె, జూలై 8, ప్రభాతవార్తః** బనగానపల్లె పట్టణంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు వైసీపీ కార్యాలయం నుంచి నవాబు కూడలి వరకు భారీ ర్యాలీగా వెళ్లి వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కేక్ కట్‌చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మహోన్నత పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్‌కు చెందుతుందన్నారు. ప్రజానాయకుడు మహానేత దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్ఆర్ అందరికి స్ఫూర్తిదాత అని మహానీయుని జీవితాన్ని ఆయన చేసిన సుపరిపాలన స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రెండు



తెలుగు రాష్ట్రాల ప్రజల్లో గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించిన డాక్టర్ వైయస్ఆర్ హయాంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో నిలిచిపోయేలా ఉన్నాయన్నారు. డాక్టర్ వైయస్ఆర్ పరిపాలనను స్ఫూర్తిగా తీసుకున్నఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన అమలు చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. రాష్ట్రంలో వైద్య విద్యను పేద ప్రజలకుచేరువ చేయడానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి డా.వైయస్ఆర్‌పేరుతో రాష్ట్రంలో 17 మెడికల్‌కళాశాలలను ఏర్పాటుకు కృషిచేస్తే వాటిలో 12 కళాశాలలను నేడు అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం వెనక్కు నెట్టిందని విమర్శించారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వర్‌రెడ్డి, దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి సందర్భంగా మెగా రక్తదానశిబిరాని ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో ఎంతో మంది దాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డిలు మాట్లాడుతూ వైయస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాల గురించి వారు కొనియాడారు. ఆరోగ్యశ్రీ ప్రధాత, శ్రీ రైతు బాంధువుడు స్వర్గీయ వైయస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. పాదయాత్రతో పేద కష్టాలను స్వయంగాచూసిన నాయకుడు, మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల కన్వీనర్లు సభ్యులు ప్రజా ప్రతినిధులు, వైసీపీ అభిమానులు, కాటసాని అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.

**ఆదోని, జూలై 8, ప్రభాతవార్త:**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం జయంతి కార్యక్రమం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి బ్లడ్ డొనేషన్ తో పాటు ఏరియా హాస్పిటల్ లో మహిళా హాస్పటల్లో బ్రెడ్లు పండ్లు పంచడం జరిగింది వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి పట్టఅధ్యక్షుడు తీ దేవా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ లు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల పక్షాన నిలబడి ఉచిత వైద్యం ఫీజు రియంబర్స్మెంట్ పేదలకు రూపాయి కిలో బియ్యం ఇల్లు లేని పేదలందరు కూడా ఇల్లు కట్టించి జలయజ్ఞంతో ప్రాజెక్టులు అలాగే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకురావడం జరిగింది. ఆయన కుమారుడైనటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాట లోనే నడుస్తూ పది అడుగుల ముందుకు వేస్తూ నవరత్నా లు అనే సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి



పేదలకు అందే విధంగా దళారి వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజలకు అందించిన ఘనుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు కూటమి ప్రభుత్వాన్ని చూస్తున్నాం రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు పేదల ఆస్తులకు భద్రత లేదు పేదల ప్రాణాలకు భద్రత లేదు అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చినటువంటి కూటమి ప్రభుత్వానికి కోర్టులు చెంప దెబ్బలు కొట్టిన ఈ కుటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు కావున మనమందరం కూడా ప్రజల పక్షాన నిలబడి ప్రజల అందాల్సిన సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాటాలు చేయాలని అన్నారు. పేదలకు మంచి జరగాలంటే మన రాష్ట్రంలో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అలాగే మన నియోజకవర్గంలో సాయి ప్రసాద్ రెడ్డి నీ గెలిపించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి మున్సిపల్ బూతు విభాగపు అధ్యక్షుడు చలపతి ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు ఏసోబు నర్సింలు వెంకటేశ్వర రెడ్డి శ్రీలక్ష్మి టౌన్ వైస్ ప్రెసిడెంట్ నారి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి తాయన్న గంగాధర్ నాగరాజ్ ఎల్లప్ప బాబా లక్ష్మన్న చిన్న వీరప్ప మల్లీ బీమా జాలమంచి శాంతా రామకృష్ణ ఎం అశోక్ అందుబాషా హరి సందీప్ కిషోర్ ప్రచార అధ్యక్షుడు పరిగెల నారాయణ సెక్రటరీ వీరాంజి రామకృష్ణ దానం సోమలింగ రాయుడు మండల యూత్ అధ్యక్షుడు నల్లారెడ్డి అశోక్ ఇక్బాల్ ముని రామంజి కిషోర్ వెంకటేశులు పూర్ణ సన్నీ అనిల్ యాసిన్ వేణు హనుమంతు సుధాకర్ బాబు కామాప్ప గుండా చిన్న నాగరాజు లక్ష్మన్న శీను శేషు రామకృష్ణ నాగ తిక్కన్న భవాని దుర్గాప్ప ఆబూ బక్కర్ మాధవ్ బాలు రామకృష్ణ సోమనాథ్ ఉచిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర మరువని మహానేత వైఎస్ఆర్

**చాగలమర్రి, జూలై 8, ప్రభాతవార్త:**



రైతుబాంధవుడు, పేదల పెన్నిధి, రూపాయి డాక్టర్, జలయజ్ఞ ప్రధాత, మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి అని మండల అధ్యక్షులు రామిశెట్టివీరభద్రుడు కొనియాడారు. మంగళవారం డా.వైఎస్.రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను మండల వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దమకానం కాలనీలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు రామిశెట్టివీరభద్రుడు మాట్లాడుతూ వైఎస్ఆర్ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి పరిపాలన సాగించారన్నారు. పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం నిత్యం పరితపించిన గొప్ప మానవత వాది వైఎస్ఆర్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ 104, 108 వంటి గొప్ప పథకాల ద్వారా ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించిన ఘనత వైఎసఆర్కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సోహెల్, చక్రంబీడి ముల్లాషబ్బీర్, ముల్లాకాదర్‌బాష, రంగయ్య, జగదీశ్వరరెడ్డి, రామగురివిరెడ్డి, ముల్లా ఇబ్రహీం, షరీఫ్, జాబీర్, రమణారెడ్డి, హోటల్ మహమ్మద్, జట్టిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**ఆలూరు రూరల్, జూలై 8, ప్రభాతవార్త:**



దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఆలూరు పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి సోదరుడు వెంకటేష్ కేక్ కట్‌చేసి సంబరాలు జరిపారు. రాష్ట్ర రాజ కీయాల్లో ప్రజలకు నిస్వార్థంగా సేవలందించి చరిత్ర లో వైఎస్ఆర్ నిలిచిపోయారని కొనియాడారు. వైకాపా నాయకులు రామాంజనేయులు, వెంకటేష్, భాస్కర్, కొట్టాలరాజు, వరుణ్, మల్లికార్జున, బాబు, పాల్గొన్నారు.

## కలెక్టరును కలిసిన టిడిపి నేత వైకుంఠం శివప్రసాద్

**ఆలూరు రూరల్, జూలై 8, ప్రభాతవార్త :**



ఆలూరు నియోజకవర్గంలో తాగునీటిసమస్యకు శాశ్వతపరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషను జిల్లాకేంద్రమైన కర్నూలులో మంగళవారం కలిసి విన్నవించినట్లు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ తెలిపారు. శివప్రసాద్ మాట్లాడుతూ నియోజక వర్గంలో తాగునీటిసమస్య తీవ్రంగా మారిందని తెలియజేశారు. నిలిచి పోయన జాతీయరహదారి నిర్మాణం పనులు పూర్తిచేసి హోళగుంద-హెబ్బటం రోడ్డు పూర్తిచేయాలని కలెక్టర్‌ను కోరామన్నారు. కలెక్టరు సానుకూలంగా స్పందించినట్లు శివప్రసాద్ తెలిపారు.

## దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి ఘనంగా

**ఆళ్లగడ్డ, జూలై 8, ప్రభాతవార్తః**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర భంగా మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ యువ నాయకులు బరగోడ్ల సాధిక్ వుశేన్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ సెక్రెటరీ శంషూల్ హక్కు, ఆళ్లగడ్డ మండల ప్రసిడెంట్ సుధీర్, సోషల్ మీడియా వై ఎస్ సంజీవ్‌కుమార్, శిరివెళ్ల నాయకులు పసుపులేటి లక్ష్మీనరసింహా, రుద్రవరం నాయకులు శ్రీనివాసులు, డాక్టర్ వేస్లి, రంసుద్దీన్, శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండ్ల పెంపకం పై రైతులు మక్కువ చూపాలి

**: కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట : చిప్పగిరి ఎంపీటీసీ సభ్యురాలు ఎల్లంకి రజిని**

**చిప్పగిరి, జులై, 08, ప్రభాతవార్త :**



పండ్ల తోటల పెంపకంపై రైతులు మక్కువ చూపాలని, కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేసిందని చిప్పగిరి ఎంపీటీసీ సభ్యురాలు ఎల్లంకి రజిని, పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరలో రైతు గద్దల అంకుశం పొలంలో, చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు ఆధ్వర్యంలో ఎంపీడీవో అల్లా బకాష్, ఏపీవో జుబేర అహ్మదుల ఆధ్వర్యంలో, పండ్లచెట్లను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి కూటమి నాయకులు జనార్దన్ స్వామి, చిరంజీవి, తోపాటు తదితర నాయకులు రైతులు హాజరయ్యారు. ఏపీవో జుబేర్ అహ్మద్ మాట్లాడుతూ, మండలంలో 130 ఎకరాలకు పండ్ల తోటల వెంపకానికి ఎస్టిమేషన్ పంపినట్లు తెలిపారు. దీంట్లో 40 ఎకరాలకు వన్డే ఆర్టికల్చరల్ క్యాంపస్ కింద, నిమ్మ, సపోటా, నేరేడు, జామ, పండ్లు చెట్లు 3400 9 సచివాలయాల్లో నాటినట్లు తెలిపారు. ఇన్చార్జి ఈ.ఓపిఆర్డి బాలన్న, టెక్నికల్ అసిస్టెంట్లు మారుతి, పంచాయతీ కార్యదర్శులు సురేంద్ర, ప్రమీల, నరేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆశాల కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సమ్మెనోటీసులు ఇచ్చిన సిఐటియు నాయకులు మరియు ఆశ వర్కర్లు

**ఆదోని రూరల్ , జులై 8 , ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ సంఘాలు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీసం వేతనం 26 ఇవ్వాలని జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని నాయకులు కోరారు మంగళవారం పెద్ద తుంబలం, పెద్ద హరివాణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు ఆశా వర్కర్లతో కలిసి సిఐటియు, ఆశ వర్కర్ల నాయకులు అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి వీరారెడ్డి, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు లతా, లావణ్య, రాజేశ్వరి, సుకన్య లు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని ఈఎస్ఐ పిఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. బాలింతలు గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలు కాపాడుతూ దగ్గర ఉండి చూసుకుంటూ వారి ఆలనా పాలనా ఆరోగ్యాలను కాపాడుతున్న ఆశాలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకునే పరిస్థితి లేదని కనీసం ఆరోగ్యం బాగాలేకపోయినా విధులు నిర్వహించాలని ఒత్తిడితో పని చేయవలసి వస్తుందని వారు తెలిపారు ఇటువంటి ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలని రేపు జరిగే సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు కార్యక్రమంలో ఆశాలు విశాలాక్షి, నరసమ్మ లక్ష్మి,, నసీమా, నాగేంద్రమ్మ, పుష్పవతి, మల్లేశ్వరి, శాంతి తదితరులు హాజరయ్యారు.

## గోనెగండ్లలో ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

**గోనెగండ్ల, జూలై8, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జన్మదిన వేడుకలను వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గోనెగండ్ల, వేముగోడు, హెచ్ కైరవాడి, పెద్దమరివీడు గ్రామాలలో వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎంపీపీ, మండల వైసీపీ కన్వీనర్ కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి టి.బందే నవాజ్, తాలుకా బీసీ అధ్యక్షుడు మురళి నాయుడు, రాష్ట్ర అనుబంద సంఘం నాయకులు కాశీవిశ్వనాథ్‌రెడ్డి,వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఆయన రాష్ట్రనికి చేసిన సేవలను కొనియాడారు. మండల వైసీపీ నాయకులు దొరబాబు,చికెన్ రాజా,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా నేత వైఎస్సార్....

**- ఘనంగా దివంగత మహానేత వైఎస్సార్ 76 జయంతి వేడుకలు**

**కౌతాళం, జూలై08, ప్రభాతవార్త;**



ప్రజానేత దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందించిన సేవలు మరువలేనివని వైఎస్సార్సీపీ నాయకులు దేశాయ్ ప్రహ్లాద్ ఆచార్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన కౌతాళం లో మంగళవారం దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను వైఎస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానుల మధ్య కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఆయన సేవలు మరువ లేనివన్నారు. మొట్టమొదటగా రైతు రుణమాఫీ, అవ్వతాతలకు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, 108, 104 వాహ నాల ఏర్పాటు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సాహసోపేతమైన పథకాలను ప్రజల దరికి చేర్చిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని ఆయన సేవలను కొనియాడారు. మాజీ సర్పంచ్ అవతారం, కౌతాళం సర్పంచ్ పాల్‌దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, నాయకులు వెంకటరామరాజు, ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే రామన్న, అబ్దుల్‌సమద్, దివ్యాంగుల మండలాధ్యక్షులు షేక్షావలి, బీమా యూత్ అధ్యక్షులు భీమేష్, నాయకులు ఎహసేని, అంజి, వడ్డే గురు పాల్గొన్నారు.

## రుద్రవరంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**రుద్రవరం, జూలై 8, ప్రభాతవార్త :**



దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండలకేంద్రమైన రుద్రవరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రుద్రవరంలోని అమ్మవారిశాల, నాలుగురోడ్లకూడలిలో వైఎస్ఆర్ జయంతి సందర్భంగా బాణాసంచా పేల్చి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను ప్రజలకు పంచారు. వైకాపా నాయయకులు మాట్లాడుతూ పేద ప్రజలు, రైతుల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వైఎస్ఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రుద్రవరం మాజీ జెడ్పిటిసి టిఏ.నరసింహారావు(తెలుగుబాబు), ఎంపిపి మబ్బుబాలస్వామి, మాజీ సాగునీటిసంఘం అధ్యక్షులు కొల్లంపుల్లయ్య, వైకాపా నాయకులు బోయిలకుంట్ల చిన్ననాగన్న, కొల్లం కెసి.నరసింహులు, నెంబర్‌వన్ హుసేని, బండారుపెద్దన్న, వైకాపా సోషల్ మీడియా నల్లవాగుపల్లెఖాదర్‌బాబు, హుస్సేన్ అన్నలదాసుపెద్దబాలన్న, డిష్ భాస్కర్, వార్డుమెంబర్ పగిడిశివరామయ్య, వెంకటచంద్రుడు, తెలుగువెంకటేష్, వారుమెంబరు కాశి,బషీర్, భారీసంఖ్యలో వైకాపా అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్సవాల్లో వలంటీర్ల సేవలను వినియోగించుకోవాలి

**- శ్రీమఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసులు**

**మంత్రాలయం, జూలై08, ప్రభాతవార్త;**



ఆగస్టు నెలలో జరిగే శ్రీ రాఘవేంద్రస్వామి సప్తరాత్రోత్స వాల్లో వలంటీర్ల సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని శ్రీమఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం శ్రీమఠంలోని వివిధశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో వలంటీర్ల సేవలను ఏవిధంగా వినియోగించుకోవాలి, ఎక్కడెక్కడ వినియోగించుకోవాలన్న తదితర విషయాలను అధికారులకు తెలియజేశారు. తుంగభద్ర నది పరిసరాలు, పరిమళ ప్రసాదం కౌంటర్‌లు, భక్తుల దర్శన క్యూలైన్‌లు, అన్నపూర్ణ భోజనశాల క్యూలైన్‌లు తదితర స్థలాల్లో వలంటీర్లను వినియోగించు కోవాలన్నారు. వలంటీర్లుగా తమ సేవలను అందించడానికి ఆసక్తి కలిగిన యువకులను గుర్తించా లన్నారు. కావునా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మేనేజర్‌లు వెంకటేష్‌జోషి, సురేష్ కోణాపూర్, ఐపీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావవరణాన్ని కాపాడండి

**సంజామల, జూలై 8, ప్రభాతవార్తః**



సంజామలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడిఓ సాల్మన్ అన్నారు. మండల కేంద్రం సంజామల కస్తూరిబా పాఠశాలలో ఏపీఓ జయంతితో కలిసి ఎంపీడిఓ సాల్మన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలేఖ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**అవుకు రూరల్, జూలై 8, ప్రభాతవార్తః**



అవుకు మండలంలోని కొండనాయనిపల్లె గ్రామంలో అకుల నాగిరెడ్డి ఆద్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తిచేసిన నేపథ ్యంలో మంగళవారం నిర్వహించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అవుకు మండల టిడిపి అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి మరియు ఎఎంసి బనగానపల్లె చైర్మన్ కాత్రెడ్డి మల్లిఖార్జునరెడ్డిలు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించి అభివృద్ధి సంక్షేమంతో కూడిన సుపరిపాలన గురించి ప్రజలకు వివరిస్తు జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## స్కూల్ పరిసరాల్లో వున్న దుకాణాల్లో గుట్కా సిగరెట్లు అమ్మరాదు

**- ఎస్ఐ జగన్‌మోహన్**

**బండిఆత్మకూరు, జూలై 8, ప్రభాతవార్తః**



మండల వ్యాప్తంగా స్కూల్ పరిసరాల్లో ఉన్న దుకాణాల్లో గుట్కా, సిగరెట్, మత్తు పదార్థాలు అమ్మరాదని అమ్మిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు. మంగళవారం భవిష్యస్కూల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణాలను అకస్మికంగా తనిఖీచేశారు ఈతనిఖీల్లో రెండు షాపుల్లో గుట్కా, సిగరెట్లు ఉన్నాయని కాప్టా యాక్టు ప్రకారం రెండు కేసులు నమోదుచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర యువతను మత్తుపదార్థాల వల్ల కలిగే హాని కర ప్రభావం నుండి రక్షించడానికి రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా అదేశాల మేరకు ఈగల్ చీఫ్ ఐజిపి ఆర్‌కె రవికృష్ణ నేతృత్వంలో సేఫ్ క్యాంపస్ జోన్ మరియు పొగాకు రహిత విదా ్యర్థుల లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రత్యేక అపరేషన్ చేపట్టిందన్నారు. ఈసందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ఉత్తర్వుల మేరకు బండిఆత్మకూరులో దుకాణాలు తనిఖీచేపట్టామన్నారు. ఈయన వెంట ఈగల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ కోడూరు సొసైటి అకస్మిక తనిఖీ

**- నంద్యాల ఏడి ఆంజనేయ**

**బండిఆత్మకూరు, జూలై 8, ప్రభాతవార్తః**



మండలంలోని ఏ కోడూరు గ్రామంలో ఉన్న ప్రాధమిక సొసైటిని నంద్యాల ఏడి ఆంజనేయ, మండల ఏవో పవన్‌కుమార్ అకస్మికంగా తనిఖీచేశారు. ఈతనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిష్టర్‌లు, బిల్లు బుక్కులు, గోడౌన్‌స్టాక్‌ను తనిఖీచేశారు. రోజుకు ఒక గ్రామం చొప్పున ఎరువులు పంపిణి చేయాలని అధార్, పట్టదారు పాసుబుక్కులు పరిశీలించి ఎరువులు పంపిణి చేయాలని సొసైటి సిబ్బందికి సూచించారు. ఏడి ఆంజనేయ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ కోడూరు సొసైటి 224 టన్నుల యూరియా, 99 టన్నుల డిఏపి పంపిణిచేసినట్లు తెలిపారు. అనంతరం మండల వ్యాప్తంగా 415 టన్నుల యూరియా ఉందని రైతులు కంగారుపడోద్దని అందరికి యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాగర్‌కు పరుగులిడుతున్న.. గంగమ్మ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న కృష్ణమ్మ బిరబిరా తిరుగుతూ నాగార్జునసాగర్‌కు తరలి పోతుంది. కాగా జాలువారుతున్న శ్రీశైలం జలశయం అందాలను చూసేందుకు యాత్రికులు రద్దిని తలపిస్తుంది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల దా ్వరా 94,749 క్యూసెక్యుల నీరు,విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29068 క్యూసెక్యుల నీరు,సుంకేసుల నుండి 62,672 క్యూసెక్యుల నీరు మొత్తం 1,86,489 క్యూసక్యుల నీటి ప్రవాహం వచ్చిచేరు తుంది. కాగా శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా నమొదు అయింది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ మంగళవారం 12 గంటల సమయానికి నీటిమట్టం 882.10 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 199.2737 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమగట్టు జలవిద్యుత్ కే ంద్రంలో టి.జి.జెన్-కో అదికారులు విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తూ అనం తరం దిగువకు 35,315 క్యూస్యే క్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి చేస్తు 32,555 క్యూసెక్యూల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.

## ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో వెహికల్ చెకప్

**కర్నూల్ హాస్పిటల్ ,జూలై 8, ప్రభాతవార్త :**



డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, కర్నూలు వారి ఆదేశముల మేరకు కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది గుడుంబాయి తాండ గ్రామం శివారు లో వెహికల్ చెక్ నిర్వహిస్తుండగా, గుడుంబాయి తాండ కు చెందిన గి.నాగేంద్ర నాయక్ బైక్ పై నాటు సారాయిని కాల్వ గ్రామంకు తీసుకొస్తుండగా, ముద్దయి పారిపోగా, బైక్ మరియు 15 లీటర్ల నాటు సారాను స్వాదీనము చేసుకొని, సదరు పారిపోయిన మగ వ్యక్తి పై కేసును నమోదు చేసినట్లు కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కే.చంద్రహాస్ తెలిపారు. మరియొక్క కేసులో బంగారుపేట కు చెందిన నీలిసికారి రమేష్ వద్ద 12 లీటర్ల నాటు సారాయి స్వాదీనము చేసుకున్నాము అని ఇన్స్పెక్టర్ కే.చంద్రహాస్ తెలిపారు. ఈ దాడులలో కర్నూల్ స్టేషన్ సబ్‌ఇన్స్పెక్టర్ రీ.నవీన్ బాబు మరియు కానిస్టేబుల్ సిబ్బంది ఈరన్న, మధు, రామచంద్ర, సూర్య నారాయణ మరియు రామలింగయ్య పాల్గొన్నారు అని తెలిపినారు.

## సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- టీడీపీ నాయకులు**

**గడివేముల, జూలై8, ప్రభాతవార్త;**



ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నాయకులు, బూత్ ఇన్‌చార్జి గంజర్ల గణేష్‌రెడ్డి, సర్పంచ్ గంజర్ల గంగాధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వొండుట్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్య క్రమం సోమవారం నిర్వహించారు. వారు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పతకాలపై ప్రజలకు కరపత్రాలను అందజేస్తూ వివరించారు. సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడి నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మహానేత వైఎస్సార్ 76 జయంతి వేడుకలు

**దేవనకొండ, జూలై08, ప్రభాతవార్త;**



ప్రజానేత దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందించిన సేవలు మరువలేనివని వైఎస్సార్సీపీ నాయకులు, జెడ్పీటీసీ కట్టు, ఎంపీపీ భర్త లుముంబా, వైసీపీ నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు, హంపిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రమైన దేవనకొండలో మంగళవారం దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను వైఎస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానుల మధ్య కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. మొట్టమొదటగా రైతు రుణమాఫీ, అవ్వతాతలకు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, 108, 104 వాహనాల ఏర్పాటు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సాహసోపేతమైన పథకాలను ప్రజల దరికి చేర్చిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులు నరసింహయ్యస్వామి, కబీర్, వెంకటాపురం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎల్.కె.శ్రీను, ఆనంద్, రామాంజనేయులు, చంద్రన్న, యూసుఫ్, మద్దిలేటి, మీనిగ కృష్ణ, పెద్దన్న, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి కోరుతూ చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలి

**గోనెగండ్ల, జూలై 8, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ బుధవారం దేశవా ్యప్తంగా జరపతలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేశ్వంరావు కోరారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు ఆశా వర్కర్స్ ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ నాయకులు నభిరసూల్, అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రం ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్స్‌న్ తీసుకువచ్చిందని వీటిని వెంటనే రద్దు చేయాలని కోరారు.కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని,ప్రభుత్వం సంస్థల ప్రవేటీకరణ ఆపాలని స్కీంలలో పనిచేసి వారిని కార్మికులుగా గుర్తించాలని సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని,అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వవైద్యురాలు రంగా రవళికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సుశాంతి, మునెప్ప, ఆనూషా, రామలక్ష్మి, సుజాత, బేగం, దాసరి,కే ఎవీపీఎస్ నాయకులు కరణాకర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు

**- వైద ్యశాలలో పండ్లు, బ్రెడ్లు, భోజనం పంపిణి**

**బేతంచెర్ల, జూలై 8, ప్రభాతవార్తః**



దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, బాబురెడ్డి, ముర్తుజా వలి, ఖాజా వుశేన్‌లు కేక్ కట్‌చేసి ఘనంగా వేడుకులు జరుపుకున్నారు. అనంతరం వైసీపీ మండల కన్వీనర్ కుంచ తిరుమలేశ్వర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ ఉశేన్‌ల ఆధ్వర ్యంలో ర్యాలీగా బయలుదేరి వైయస్ఆర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అలాగే శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు, గర్భిణిలకు బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణి చేయడం జరిగింది. అలాగే భోజనాలు వడ్డించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ పేదల పెన్నిధి దివంగత నేత డా.రాజశేఖర్‌రెడ్డి అని సంక్షేమ పథకాలు అమలుచేయడంలో ఆయనకు ఏవరు సాటిలేరని అందుకే పేదల హృదయాల్లో నేటికి చిరస్మరణియుడిగా నిలిచారని కొనియాడారు. ఆయన స్పూర్తితో ప్రతిఒక్కరు ముందుకు వెళ్లాలని పిలుపునిచా ్చరు. మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ 76 జయంతి వేడుకలు

**హుళగుంద, జూలై 8, ప్రభాతవార్తః**



మండల కేంద్రమైన హుళగుంద లో స్థానిక ఎస్బిఐ బ్యాంక్ దగ్గర్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖరరెడ్డి 76 జయంతి వేడుకలను ఆలూరు వైకాపా ఎమ్మెల్యే బుసీనే విరుపాక్షి ఆదేశాల మేరకు వైకాపా మండల కన్వీనర్ షఫీఉల్లా ఆధ్వర్యంలో ఘనంగా 76వ జయంతి వేడుకలు నిర్వహించారు.వైఎస్ఆర్ జయంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ డాక్టర్ .వైయస్ .రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదవాళ్లకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. తన ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదటి సంవత్సరం ఉచిత కరెంట్ ఫైల్ పై సంతకం పెట్టిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్కే గిరి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శేషప్ప హనుప్ప రామ కృష్ణ మర్రిస్వామి శేషిగిరి సత్యనారాయణ రెడ్డి సవరప్పా రైతు సంఘం నాయకులు కృష్ణయ్య రహమతుల్లా ఉదయ్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# అనుమతుల్లేకుండా ఫీల్డాఫీసర్‌ను ఎలా నియమించారు ..!?

- దుబాయిలో ఉన్న వ్యక్తులకు ఉపాధి బిల్లులా.!
- సర్పంచ్ తీర్మాణాల్లేకుండానే పనుల గుర్తింపు
- కోడుమూరు మండల చిత్ర పటంలో లద్దగిరి ఉందా.!
- ఎంపిడివోపై విరుచుకుపడ్డ లద్దగిరి సర్పంచ్



**కోడుమూరు,జులై 8, ప్రభాతవార్త :** లద్దగిరి గ్రామంలో జరిగే ఉపాధి హామి పథకం పనుల పర్యవేక్షణకు నియమించబడే ఫీల్డాఫీసర్‌ను తన అనుమతిల్లేకుండా ఎలా నియమించారని లద్దగిరి గ్రామ సర్పంచ్ పట్టె హనుమంతు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంకు ఎంపీపీ రూతమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో లద్దగిరి గ్రామ సర్పంచ్ హనుమంతు మండల స్థాయిలో ఉండే అధికారుల పనితీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గ్రామానికి తాను సర్పంచ్ అని ప్రజలంతా గుర్తిస్తున్నారు కానీ ఇక్కడ ఉన్న అధికారులంతా గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. అందుకే కోడుమూరు మండల చిత్ర పటంలో లద్దగిరి గ్రామం ఉందా అని అధికారులపై విరుచుకుపడ్డారు. అధికారులకు తానంటే లెక్క పోతే తనకు సర్పంచ్ పదవెందుకని వాపోయ్యారు. గ్రామంలో జరిగే ఉపాధి పనుల పర్యవేక్షణకు నియమించే ఫీల్డాఫీసర్ తన ప్రమేయం లేకుండా ఎపివో మోదీన్ ఎలా నియమించారన్నారు. ఆ అధికారికి భారీగా నగదు తీసుకొని నియామకం చేశారన్న విషయాన్ని తాను రుజువు చేయడానికి కూడా సిద్దమని స్పష్టం చేశారు. ఇలాంటి అధికారి పనితీరుతో గ్రామంలో జరిగే ఉపాధి పనుల్లో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. గ్రామంలో లేని వారికి జాబ్ కార్డులు సృష్టించడంతో పాటు వారికి బిల్లులు అందిస్తున్నారన్నారు. అంతే గాక మరి కొంత మంది ఊర్లల్లో లేనివారికి,పనులు చేయకుండా ఇంటి దగ్గరే ఉన్న వారికి బిల్లులు చెల్లిస్తున్నారని మండిపడ్డారు. ఇది ఒక ఎత్తైతే .. మరోక ఎత్తు లద్దగిరి గ్రామానికి చెందిన వ్యక్తి దుబాయిలో ఉంటే వారికి కూడా ఉపాధి బిల్లులు అందిస్తున్నారని ఆరోపించారు. వీటిపై అడిగే వారు లేక పోవడంతో కొన్ని చోట్ల కూలీలతో చేయాల్సిన పనులను యంత్రాలతో పనులు చేయించిన రోజులున్నాయన్నారు. ఉపాధి పనులల్లో భారీగా అవకతవకలు జరిగానా అడిగే వారే లేరన్నారు. అంతే గాక కోడుమూరు ఎంపిడివో కూడా తనకు ప్రభుత్వ పరంగా జరిగే పనులకు కూడా సమాచారం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ పరంగా జరిగే అభివృద్ధి పనులకు సర్పంచ్ తీర్మాణాలు,గ్రామ సభల్లేకుండా కూడా పనులను చేయిస్తున్నారని ఎంపిడివోపై చిందులు వేశారు. ఇలా ఎవరికి వారు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టిస్తున్నారని, వీటిపై సమగ్ర విచారణ చేయించేందుకు తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తనన్నారు. ఈ విషయంపై స్పందించిన ఎంపిడివో ఎసి రాముడు మాట్లాడుతూ సభల్లో లద్దగిరి సర్పంచ్ హనుమంతు చేసిన ఆరోపణలపై వెంటనే విచారణ చేయిస్తానన్నారు. సమావేశంలో తాహశీల్దార్ నాగరాజు, జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు శ్రీనివాసరెడ్డి, అంగన్‌వాడీ అధికారి వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## డిఏపి,యూరియా కొరత లేకుండా రైతులకు అంధిస్తాం

**నందికొట్కూరు, జూలై 8, ప్రభాతవార్త:**



రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా డిఏపి, యూరియా సమృద్ధిగా అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని డిసిఎంఎస్ నాగేశ్వర్‌రావు యాదవ్, నందికొట్కూరు మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం డిఏపి, యూరియా కొరత ఉందని తెలియడంతో దీనిపై వారు చర్చించి రైతుల కోసం డిఏపి, యూరియాను తెప్పించి అందుబాటులో పెట్టారు. మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సుధాకర్‌యాదవ్,మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, సర్వోత్తమరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

## ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**నందికొట్కూరు,జూలై 8,ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని నందికొట్కూరు, మిడుతూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లాల మండలాలలో రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరైన ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయశాఖ అధికారులు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఏవో పి.షేక్షావలి తనిఖీలు చేశారు. ప్రాథమిక సహాకార సంఘాలకు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద 925.63 టన్నుల యూరియా, 365.8టన్నుల డిఏపి, 1547.6టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏవో తెలిపారు.నందికొట్కూరు సబ్ డివిజన్ నందు ఇప్పటి వరకు 3176.6 హెక్టార్ల సాధారణ విస్తరణకు గాను 3838 హెక్టార్ల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగులో ఉన్నాయని కవున రైతులు ఎలాంటి ఆపోహలకు లోను కాకుండా ముందస్తు ఎరువులు కొనగోలు చేయవలసిన అవసరం లేదని ఏవో తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మను కలిసిన డా.రంగారెడ్డి

**తుగ్గలి, జూలై 8, ప్రభాతవార్త:**



పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మను ఆ పార్టీ డాక్టర్స్ విభాగపు జిల్లా ఉపాధ్యాక్షుడు నునసరాళ్ళ గ్రామానికి చెందిన డాక్టర్.రంగారెడ్డి, పార్టీ నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డిలతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు ఆరోగ్యశ్రీ వ్యవస్థను స్వర్గీయ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టారని,నాడు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం వచ్చాక దానిని చిన్నాభిన్నం చేశారన్నారు. పెదవాళ్ళు వైద్యం కోసం ఆసుపత్రులకు వెళితే ఆరోగ్యశ్రీ వర్తించదని నిర్వాహకులు ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారని, కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మండల జిల్లా నాయకులతో కలిసి కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు.తనకు పదవి రావడానికి సహాకరించిన శ్రీదేవమ్మకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రగుడి రామచంద్రారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అట్లా గోపాల్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి, పరశురామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సిద్ధార్థరెడ్డి, రమణారెడ్డి,విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమంతో సుపరిపాలన

**తుగ్గలి,జూలై 8,ప్రభాతవార్త:**



అభివృద్ధి సంక్షేమం కలగలిపిన సుపరిపాలన ఏడాది కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు అంధించారని కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు, పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లమ్మగుట్ట తాండా,రోల్లపాడు తాండా గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక టిడిపి నాయకులు తులసీనాయక్, శ్రీను నాయక్‌తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి శ్రీనివాస్, వెంకటస్వామి, చంద్రన్న, మిద్దె వెంకటేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, మైరాముడు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బులాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**వెలుగోడు, జూలై 8, ప్రభాతవార్త:**



రైతులందరు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వేసే పంటకు ఇన్సురెన్సు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం అబ్బులాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్య క్రమంలో వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ లిస్టులో పేర్లు నమోదు కానీ రైతులు ఆర్ఎస్‌కేలలో గ్రామ వ్యవసాయ సిబ్బంది దగ్గర గ్రీవెన్స్ మోద్యుల్లో అప్లయి చేసుకోవాల్సిందిగా తెలిపారు. అనంతరం గ్రామంలో ఉండే సాయి లక్ష్మీఫెర్టిలైజర్స్ మరియు ధనలక్ష్మీఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీచేశారు. డీలర్లందరిని స్టార్ రిజిష్టర్లు ఎప్పటికప్పుడు ఫిజికల్ స్టాక్‌తో సరిచూసుకోవాలని మరియు ఫెర్టిలైజర్స్ కొనుగోలు చేసే రైతులందరికి తప్పకుండా బిల్లులు ఇవ్వాలని సూచించారు. అధిక ధరలకు ఎరువులను అమ్మిన యెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలు

**ఆస్పరి,జూలై 8,ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన ఆస్పరిలో డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను వైకాపా మండల కన్వీనర్ బసవరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పటీసీ దొరబాబు, మాజీ సొసైటి చైర్మన్ కట్టెం గోవర్ధన్, ఎంపిపి ఉమాదేవి, సుంకర రామాంజనేయులు మాట్లాడుతు వై.యస్.ఆర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్లు, పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గుడిసె మమానంది, జిల్లా కార్యదర్శి పెద్దయ్య,వైకాపా తాలుకా యూత్ వింగ్ అధ్యక్షులు అశోక్, యూత్ నాయకులు మసాల ప్రకాష్, తిమ్మన్న, శివ,రాజశేఖర్, బినిగేరి సర్పంచ్ వెంకటేష్, ఎంపిటీసి రాధాకృష్ణ, రంగన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటల సాగుతో అధిక ఆదాయం

**నంద్యాల టెక్కె, 08 జూలై, ప్రభాతవార్త:**



ఉద్యానవన పంటల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఎంపీడీఓ సుగుణ శ్రీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నంద్యాల మండలంలోని పాండురంగాపురం గ్రామంలో మంగళవారం ఒక రోజు భారీ ఉద్యానవన తోటల పెంపకం కార్యక్రమం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథక ం కింద చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన రైతులు నాగేషుడు, రవీంద్రరెడ్డి పొలాల్లో గుండుమల్లె, మునగ పంట మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఉద్యానవన పంటల సాగుతో కలిగే లాభాలు గురించి ఉద్యానవనశాఖ అధికారులు రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శివనాగజ్యోతి, కోర్సు డైరెక్టర్ పరమేష్, ప్లాంటేషన్ మేనేజర్ నాగరాజు, ఏపీఓ గణేష్, పంచాయతీ కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఈసీ అశోక్, టీఏ ఫకృద్దీన్‌బాషా, ఎఫ్ఏ జాన్సన్ పాల్గొన్నారు. అలాగే మిట్నాల గ్రామంలో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ సుగుణ శ్రీ గ్రామంలో పర్యటించి ప్రజలకు పలు సూచనలు చేశారు. చెత్తను అందించే సమయంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా డబ్బాలలో ఉంచి ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు.

## గూడూరులో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**గూడూరు,జులై 8, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గూడూరులో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక వైఎస్సార్ విగ్రహం దగ్గర శ్రేణులు విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం శ్రేణులు వైఎస్సార్ జయంతి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ అమర్ రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆ తరువాత వైసీపీ నాయకులు వైఎస్సార్ హయంలో ఉమ్మడి రాష్ట్రాలల్లో సాగించిన పాలన ప్రజలల్లో చెదరని ముద్రగా నిల్చిపోయిందన్నారు. ఆ మహానేత ఆదర్శమార్గాల బాటపైనే మనమంతా నడుద్దామన్నారు. స్థానిక వైసీపీ నాయకులు పిఎన్ అస్లాం,జులపాల వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, ఎల్.వెంకటేశ్వరు , మద్దిలేటి, పొలకల్ తిమ్మారెడ్డి, నందకిశోర్, పత్తిరంగడు, రవిప్రతాప్, సమీర్, మౌలాలి, బండిరాజు, పాములశివ, ముజీబ్, కోడిగుట్ల రహీం, ఇబ్రహీం, ముల్లాభాష, రషీద్ పాల్గొన్నారు.

## సంతానం విషయంలో వైద్యుల సలహాలు పాటించాలి

**క్రిష్ణగిరి, జూలై8, ప్రభాతవార్త :**



సంతానం విషయంలో దంపతులు వైద్యుల సలహాలు పాటించాలని జిల్లా నోడల్ అధికా రి డాక్టర్ రఘురామ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ఆశాడే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు కనే విషయంలో మొదటి సంతానంనకు,రెండవ సంతానంనకు రెండు నుంచి మూడు సంవత్సరం వయస్సు తేడా ఉండేటట్లు చూసుకోవాలన్నారు.దానికి సంభందిత కుటుంబ నియంత్రణ పద్దతులను వైద్యుల సలహాలతో పాటించాలన్నారు.అలా కాకుండా గర్భం ధరిస్తే శిశువు ఎదుగుదల ఉండదన్నారు,రక్తహీనత ఉంటుందన్నారు.తక్కువ బరువు కల శిశువుకు జన్మనిస్తారన్నారు.రక్తస్రావం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలను గ్రా మాల్లోని దంపతులకు తెలియజేయాలని ఆశాలకు తెలిపారు.ఆరోగ్య విషయాల్లో ప్రజలకు వైద్యులకు అనుసంధానంగా ఆశాకార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాదికారి సురేశు, పర్యవేక్షకురాలు పద్మావతి, ప్రాజెక్టనిష్టు ఖలీల్ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలి

- ఏపీ రైతు సంఘం

**పాములపాడు రూరల్, జూలై 8, ప్రభాతవార్త:**



పాములపాడు మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర ్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, రైతుసంఘం మండల ఉపాధ్యక్షుడు కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సామన్నలు మాట్లాడుతూ పాములపాడు మండలంలో ప్రధాన పంటగా రైతులు అత్యధికంగా మొక్కజొన్న పంటను సాగుచేశారన్నారు. మొక్కజొన్న పంటకు యూరియా వేసుకునేందుకు రైతులకు మార్కెట్‌లో యూరియా దొరక్క చాల ఇబ ్బందులు పడుతున్నారని రైతులకు యూరియా సబ్‌సె ంట్‌గా అందించాలన్నారు. ఏవో యూరియా కొరత లేకుండా రైతులకు అందిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు మేకల రాజు, రైతులు పాల్గొన్నారు.

## స్నేహ వృద్ధాశ్రమానికి చేయూత

**కోడుమూరు,జులై 8, ప్రభాతవార్త :**



స్థానిక స్నేహ వృద్ధాశ్రమానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు చేయూతనందించారు. ఆదివారం జిల్లా ఆర్యవైశ్యుల సంఘం ఉపాధ్యక్షులు లింగం బాలక్రిష్ణయ్య జన్మదినం సందర్భంగా వృద్ధా శ్రమానికి తమ వంతు సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఆశ్రమంలో నిర్వాహకులకు అవసరమయ్యే మిక్సీను అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. అవసరమున్న పేద వారికి సహాయం అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఆర్యవైశ్యుల సంఘం సభ్యులు లింగం చిన్న లక్ష్మయ్య తెలిపారు.

## జననేత మాజీ సిఎం వైఎస్ రాజశేఖరెడ్డి

- వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి

**పగిడ్యాల, జూలై 8,ప్రభాతవార్త :**



జననేత దివంగతనేత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి అనీ మాజీ జెడ్పీటిసి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్ రాజశేఖరెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన పగిడ్యాల బస్టాండులోని వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. వైఎస్ఆర్ అమర్‌హై వైఎస్ఆర్ అమర్‌హై అనీ నినాదాలు చేశారు. వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న మాట్లాడుతూ అని న్నవర్గాల సంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టి వైఎస్ రాజశేఖరెడ్డికే దక్కుతుందన్నారు. జనం హృదయాలలో స్థిరసాయిగా చిరస్మరణీయుడుగా నిలిచిపోయారనీ ఆయన సేవలను కొనియాడారు. మాజీ సింగిల్‌విండో ఉపాధ్యక్షులు శేషన్న, మద్దిలేటి రెడ్డి, రమేష్‌రెడ్డి, వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**కోడుమూరు,జులై 8, ప్రభాతవార్త :**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. మండల వైసీపీ కన్వీనర్ బైటింటీ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పట్టణంలోని వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలొచ్చారు. ముందుగా వైఎస్ కాంస్య విగ్రహం దగ్గర శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వైఎస్ జన్మదిన కేకును కట్ చేశారు. శ్రేణులు వైఎస్సార్ అమర్ రహై అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. స్థానిక వైసీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి,క్రిష్ణారెడ్డి,గుజరాతి ప్రవీణ్ కుమార్,రవి కుమార్‌రెడ్డి,లాయర్ ప్రభాకర్, సోమన్న, నాగార్జున, మాదులు, లింగమయ్య, హనుమంతు, సుబ్బారావు, జగదీష్,రవి శంకర్, సిరిగిరి మద్దిలేటి, దయాకర్, దుబ్బరఘు, వర్కూరు ధర్మారెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా పథకాలను అమలు చేశారు



**ప్యాపిలి, జూలై 8, ప్రభాతవార్త :** కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్. రాజశేఖరరెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ రాష్ట్ర రైతు విభాగం కార్య దర్శి మెట్టు వెంకటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్. రాజశేఖం్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు చిరస్మరణీయ మని పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, 108,104, రైతు రుణమాఫీ, ఫీజు రియాంబర్స్ మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి అనేక పథకాలను అమలు చేసి వైఎస్ఆర్ ప్రజల హృదయాలలో నిలిచారని తెలిపారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత రాజన్నకే దక్కుతుందన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను నెరవేర్చడానికి యువత కృషి చేయాలని కోరారు. అనంతరం రైతు దంపతులు కృష్ణారెడ్డి, లక్ష్మీదేవిలను సన్మానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు బోరెడ్డి పుల్లారెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, రజనీ రెడ్డి, స్టేట్ బూత్ కమిటీ సెక్రటరీ బొర్రా మల్లిఖార్జున రెడ్డి, వి.శ్రీనివాస రెడ్డి, కృష్ణా రెడ్డి, జంగం చంద్రశేఖర్, కొండయ్య, సోమశేఖర్, బోరెడ్డి రఘు,ప్రవీణ్, జయరామయ్య, ప్రేమసాగర్ రెడ్డి, శ్రీనివాసులు, అధ్యక్షులు సుంకిరెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

## క్రాప్ లోన్‌లో రైతులను మోసం చేస్తున్న బ్యాంక్ మేనేజర్లు

**పత్తికొండ,జూలై 8ప్రభాతవార్త :**






రైతులకు ఇస్తున్న క్రాప్ లోన్లలో బ్యాంక్ మేనేజర్లు ఆరు నెలలకు ఒకసారి వడ్డీలు మీద వడ్డీలు వేసి తిరిగి రాయడం వల్ల రైతులు తీవ్రంగా మోస పోతున్నారని పందికొన శాఖ కార్యదర్శి రవికుమార్ ఆరోపించారు. పత్తికొండ గ్రామణ బ్యాంక్ రుణాలు పొందిన ఆరు నెలలకు ఒకసారి వడ్డీలు మీద వడ్డీలు వేస్తున్నారని దీనిపై అధికారులను అడిగితే ఆరు నెలలుకు ఒకసారి వేస్తామని సంవత్సరంలో ఒకే సారి వసూలు చేస్తామని రైతు మాత్రం సంవత్సరానికి ఒకసారి వసూలు చేస్తామన్నారు. క్రాప్‌లోన్లకు తక్కువ వడ్డీ పడుతుందని రైతులను నమ్మించి బ్యాంక్ అధికారులు ఏ ప్రభుత్వం వచ్చిన రైతులను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ పేరుతో అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కావున అధికారులు రైతులను మోసం చేస్తున్న బ్యాంక్ అధికారులపై విచారణ చేసి తగు చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## కూటమి ప్రభుత్వంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

- ఆలూరులో ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు
- ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేస్తాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ

**ఆలూరు, జూలై08, ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమయ్యిందని ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ అన్నారు. సోమవారం ఆలూరులో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండు వద్ద జెండాను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందాకృష్ణ మాదిగ యేళ్ల తరబడి పోరాటం చేశారని, ఆయన పోరాట ఫలితంగానే కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. దళితుల సమస్యలపై ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, ప్రభాకర్, బాలరాజు, బొజ్జప్ప, దాదాపీర, లింగయ్య, ఉచ్చురంగా, మహేష్, గంగాధర్ పాల్గొన్నారు.

## ఉర్దు పాఠశాలలో ఒకే టీచర్

**పత్తికొండ,జూలై 8,ప్రభాతవార్త :**

పత్తికొండ నియోజకవర్గం కేంద్రంలో ఉర్దూ పాఠశాలలో ఒకే టీచర్ ఉండడంతో విద్యార్థిని విద్యార్థులు విద్యకు దూరం అయ్యే పరిస్థితిలో ఉందని ఈ కూటమి ప్రభుత్వం పేద మద్య తరగతి మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని మైనార్టీలు, ప్రజా సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. కావున విద్యార్థులు విద్యకు దూరం కాకుండా పూర్తిస్థాయిలో టీచర్లను నియమించాలని వారు కోరారు.

## ఫసల్ భీమా యోజన మరియు పంట భీమా పథకం సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తపల్లె, జూలై 8, ప్రభాతవార్త :**



ఫసల్ భీమా యోజన మరియు పంట భీమా పథకం సద్వినియోగం చేసుకోవాలని మండలవ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం రైతులకు సూచించారు. ఆమె మంగళవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నందు పంటలు సాగుచేసిన రైతులు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం మరియు పంట భీమా పథకంకు ఎకరాకు వరికి రూ.800, మొక్కజొన్నకు రూ.660, కందులు రూ.400 పత్తి పంటకు రూ.1600లు, వేరుశెనగకు రూ.560లు అరటికి రూ.2750లు చొప్పున ప్రిమియం చెల్లించాలని ఈపథకం ద్వారా తుఫాన్ కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైఫరిత్యాల కారణాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించేందుకు ఈపంట భీమా పథకం ఉపయోగపడుతుందన్నారు. భీమా ప్రిమియం కట్టడానికి చివరి తేది జూలై 31 అన్నారు. వరి పంటకు ఆగష్టు 15 చివరి తేది అన్నారు. రైతుసేవా కేంద్రంలో డిసిఎంఎస్ ద్వారా యూరియా, డిఏపి తెస్తామన్నారు. ఎరువులు కావాల్సిన రైతులు అధార్‌కార్డు, పొలం పాసుబుక్కు వంటి పత్రాలతో రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఫ్యూచర్స్ జనరల్‌ఇన్సు రెన్స్ కంపెనీ స్టేట్ కోఆర్డినేటర్ అరుణ్, వ్యవసాయ విస్తరణాధికారి శివలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక బాధ్యతగా కలిగి ఉండాలి

**కర్నూలు విద్య, జూలై 8, ప్రభాతవార్త:**



వనమహోత్ సవంలో భాగంగా స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన మొక్కల ప్రాముఖ్యతపై మంగళవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. వనమహోత్ సవానికి పాఠశాల ఏజీఎం అన్వర్ బాషా ముఖ్య అతిధిగా హాజరయి ర్యాలీని ప్రారంభించిన అనంతరం మొక్కల విశిష్టతను వివరించారు. వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మానవుని మను గడకు అవసరమైన వాటిలో అతిముఖ్యమైనవి చెట్లు అంటూ పుర వీధుల్లో స్లోగన్‌చేస్తు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకిట్స్ కో ఆర్డినేటర్ అరుణ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ రాధలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన గొప్ప నేత వైఎస్సార్

- ఘనంగా దివంగత మహానేత వైఎస్సార్ 76 జయంతి వేడుకలు

**మద్దికెర, జూలై08, ప్రభాతవార్త;**



ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన గొప్ప నేత దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందించిన సేవలు మరువలేనివని వైఎస్సార్సీపీ నాయకులు, సరప ంచ్ బండారు సుహాసిని, ఎంపీపీ అనితయాదవ్, మండల కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలకేంద్రమైన మద్దికెరలో మంగళవారం దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను వైఎస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానుల మధ్య కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. మొట్టమొదటగా రైతు రుణమాఫీ, అవ్వతాతలకు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, 108, 104 వాహనాల ఏర్పాటు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సాహసోపేతమైన పథకాలను ప్రజల దరికి చేర్చిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, పీఎస్ సలహాదారుడు బండారు అంజి, ఎంపీటీసీ అంజి, చిట్టి, కవిదాసు, గంధం చంద్ర, మల్లికార్జున, హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కందులు పంపిణీ చేసిన ఏఓ

**దేవనకొండ, జూలై08, ప్రభాతవార్త;**



దేవనకొండలోని రైతుసేవా కేంద్రంలో మండలంలోని రైతులకు మంగళవారం ఏఓ ఉషారాణి ఆధ్వర్యంలో కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఎల్ఆర్‌జీ-52 అనే రకానికి చెందిన కందులను వందశాతం సబ్సిడీతో రైతులకు అందించడం జరిగిందన్నారు. రైతులు అధిక దిగుబడులను సాధించాలని సూచించారు. కందులు కావాలి సన రైతులు రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ఏఈఓ రంగన్న, వ్యవసాయ సిబ్బంది అబ్దుల్‌సలాం, మల్లికార్జున, కళావతిభాయి, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధ్యాయ అవారు ధరఖాస్తులు ఆహ్వానం

**కర్నూలు విద్య, జూలై 8, ప్రభాతవార్త:**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు/ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలు/ మండల ప్రజా పరిషత్ పాఠశాలలు/ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలు/ కేంద్రియ విద్యాలయాలు/ జవహర్ నవోదయ విద్యాలయాలు/ అటోమిక్ ఎనర్జీ విద్యాలయాలు/ సైనిక్ పాఠశాలల మరియు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు తెలియజేయడమేమనగా భారత ప్రభుత్వ న్యూఢిల్లీ వారు జాతీయ ఉపాధ్యాయ అవార్డు-2025కు ధరఖాస్తులను ఆహ్వానించారు. జిల్లాలోని అర్హులైన ఉపాధ్యాయులు కనీసం 10 పదిసంవత్సరాలు సర్వీసు పూర్తిచేసిన వారు తమ ధరఖాస్తులను హెచ్‌టిటిపిఎస్://నేషనల్‌అవార్డ్సు టుటీచర్స్.ఎడ్యూకేషన్.జిఓవి.ఇన్/లాగిన్.ఏఎస్‌పిఎక్స్ ద్వారా 13-07-2025లోపు అన్‌లైన్ నందు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## నేడు బూతులెవల్ ఆఫీసర్లకు ఐకెపి కార్యాలయంలో శిక్షణ

**పగిడ్యాల, జూలై 8,ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు బూత్‌లెవల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ పై విక్షణ కార్యక్రమములు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారనీ, అందులో బాగవంగా స్థానిక ఐకెపి కార్యాలయంలో బుధవారం మండలం నందుగల బూత్‌లెవల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ శివరాముడు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా నంద్యాల జిల్లా 136 నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం (యస్‌సి) లో బుధవారం పగిడ్యాల మండలం నందుగల బూత్‌లెవల్ ఆఫీసర్లకు ఐకెపి కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ తహశీల్దార్ శివరాముడు తెలిపారు.

# బాబు షూరిటీ-మోసం గ్యారంటీని ప్రజల్లోకి తీసుకెళ్దాం..!

**- మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పిలుపు**

**- బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ**



**గడివేముల, జూలై08, ప్రభాతార్త;**

బాబు షూరిటీ-మోసం గ్యారంటీని ప్రజల్లోకి తీసుకెళ్దామని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, పాణ్యం నియోజకవర్గ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి అన్నారు. మంగళవారం గడివేముల మండల వైసీపీ పార్టీ కన్వీనర్ బొంతల మధుసూదన్‌గుప్తా ఆధ్వర్యంలో మండలసా ్థయి నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మొదటగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఏవిధంగా నష్టపోయారో చెప్పే కార్యక్రమం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అని చెప్పారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబునాయుడు అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేసి గద్దెనెక్కారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేవారన్నారు. నేడు ఆ పరిస్థితి కూటమి ప్రభుత్వంలో లేదన్నారు. యువతకు నిరుద్యోగభృతి అని చెప్పి యేడాది గడిచినా కూడా ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందజేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రంలో వైసీపీ మండల కన్వీనర్ బొంతల మధుసూదన్‌గుప్తా, జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్ర ంశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, రఘు మాధవరెడ్డి, శివరామిరెడ్డి, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, కాలునాయక్, బాలచిన్ని, ఆనంద్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పుల్లయ్య, ఎల్లారెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు

# సుపరిపాలనలో తొలి అడుగు మరింత వేగవంతంగా..

**తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పి. తిక్కారెడ్డి పార్టీ శ్రేణులకు పిలువు.**



**కర్నూల్ హాస్పిటల్ జూలై 8 ప్రభాతవార్త :** తెలుగుదేశం, బి.జె.పి, జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన సంవత్సర కాలంగా ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వారికి తెలియజెప్పేందుకు గాను ఈ నెల 2వ తేదీన నుండి జిల్లాలోని అన్ని నియోజక వర్గములలో యం.యల్.ఎ.లు, ఇన్చార్జీలు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు ఇంటింటికి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను కలుసుకుంటున్నారని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మాన్ని మరింత వేగవంతంగా నిర్వహించాలనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ రోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రిల వారితో మాట్లాడుతూ వై.యస్. జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో అరాచక శక్తులను ఉసిగొల్పి, అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారనీ, ప్రస్తుతం జరుగుతున్న సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న ఇంటింటికి కార్యక్రమంలో వారి అరాచకాలను ప్రజలకు తెలియజెప్పాలనీ గత ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను ఇప్పటికే 80 పూర్తిగా అమలు చేయడం జరిగిందనీ మిగిలిన వ్నాటిని కూడా త్వరలోనే అమలు చేయను న్నామనీ, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలనీ, ఈ కార్యక్రమంలో పార్టీ క్యాడర్ మొత్తం కూడా పాల్గొనాలనీ సూచించారు.

## ఘనంగా దివంగత మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు



**మంత్రాలయం, జూలై08, ప్రభాతవార్త;**

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో మంగళవారం దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా ప్రదీప్‌రెడ్డికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాఘవేంద్ర సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానుల మధ్య కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ భీంరెడ్డి, నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ భీమయ్య, ఉప సర్పంచ్ పరమేష్, జనార్ధన్‌రెడ్డి, మల్లికార్జున, వైస్ ఎంపీపీ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మెగా మెడికల్ క్యాంపుకు ఎమ్మెల్యే బివికి ఆహ్వానం



**ఎమ్మిగనూరు. జులై08, ప్రభాతవార్త :**

ఎమ్మిగనూరు మండల పరధిలోని బనవాసి జవహర్ నవోదయ పూర్వపు విద్యార్థుల మెగా మెడికల్ క్యాంపుకు ఎమ్మెల్యే బీవీ ను ఆహ్వానిస్తున్నట్లు పూర్వపు విద్యార్థులు సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి స్వగృహం నందు ఎమ్మెల్యే ను కలిసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని కోరారు. ఈ కార్యక్రమం జూలై 20న నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 25 మంది డాక్టర్లు చేత వివిధ రకాల రోగులకు సంబంధించిన పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బందెనవాజ్ ఏపీఎన్జీవోస్ నాయకులు ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా సమీక్ష సమావేశం

**: డి ఎం ఎం హెచ్ ఓ పి శాంతి కళ**

**కర్నూల్ హాస్పిటల్ జూలై 8 ప్రభాతవార్త**

కర్నూలు నందలి యూ పి హెచ్ సి స్టాన్టన్ పురం లో నిర్వహించిన ఆశా సమీక్షా సమావేశము నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశా డే కు సంబందించిన ఎజెండా అంశాలలో బాగంగా, ఆశా యాప్ నందు అర్హులైన దంపతుల సేవలు , ఐరన్ మాత్రల పంపిణీ , విటమిన్ ఎ ద్రావణ పంపిణీ , నవజాత శిశు సేవల వివరాలను క్రమం తప్పక అప్లోడ్ చేయాలని తాత్కాలిక కుటుంభ నియంత్రణ పద్ధతులగురించి అవగాహన కల్పించాలని పట్టణ ఆరోగ్య కేంద్రం నందలి ఉచిత ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి, వారు ఓ. పి సేవలకొరకు వచ్చేటప్పుడు ఆధార్ నెంబర్, మరియు ఫోన్ నెంబర్ తీసుకొని వచ్చేటట్లు అవగాహన కల్పించాలని అసంక్రమిత వ్యాధుల ( ఎన్ సి డి 3.0 ) పై సర్వే త్వరితంగా పూర్తి చేయాలని డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలలో (జూలై 1 నుంచి 31వ తారీకు వరకు ) భాగంగా డెంగ్యూ నివారణ గురించి పట్టణ ఆరోగ్య కేంద్రాలలో మరియు వార్డ్ లలో అవగాహన సదస్సులు నిర్వహించాలని గర్భవతులలో రక్తహీనత శాతం నిర్ధారణ కొరకు హీమోగ్లోబిన్ పరీక్షలు సమయానుసారంగా నిర్వహించి ఐరన్ మాత్రలు , ఐరన్ సుక్రోస్ ఇంజెక్షన్ తో చికిత్సలు అందేటట్లు చూడాలని అవసరమైనవారికి రక్తమార్పిడి కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు వెల్లునట్లు ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డి.పి.ఎం.ఓ డాక్టర్ ఉమా, డి.పి.ఓ విజయ రాజు , బయాలజిస్ట్ వెంకటేశ్వర్లు , వైద్యాధికారి డాక్టర్. మోనిక ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాత వాహనాలకు.. నోడీజల్.. పెట్రోల్ ..!?

**: ఎందుకు పనికిరాని ఓల్డ్ వెహికిల్స్**

**: తక్కువ ధరలకు విక్రయిస్తున్న యజమానులు**

**: కార్పోరేట్లకు మేలు కేనని విమర్శలు**

**: దశల వారిగ దేశ వ్యాప్త అమలుకు ప్రణాళి**



**కర్నూలు, జూలై08, ప్రభాతవార్త ప్రతినిది :**

పాత వాహనాల విషయంలో ఢిల్లీలోని బి.జె.పి ప్రభుత్వం అమలులోకి తీసుక వచ్చిన చట్టం పట్ల హర్షవ్యతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. వాహన యజమానుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. వాతవరణ కాలుష్య నివారణకు ఇదొక మంచి నిర్ణయమని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ఇది సరైన మార్గం కాదని వాహన ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది కార్పోరేట్ కంపెనీలకు ఖిలాభం చేకూర్చే చర్యగ విమర్శలు లేక పోలేదు. రెగ్యులర్ వాహనాల కండిషన్ చెక్ చేసి అనుమతులు ఇస్తే సరిపోతుందనే వాహన యజమానులు అంటున్నారు . ఢిల్లీ మహానగరంలో అక్కడి బి.జే.పి ప్రభుత్వం కాలం చెల్లిన వాహనాలు రహదారులపై తిరగ రాదని ఇంధన నిషేధం విధించి ఇటీవల అమలులోకి తెచ్చింది. కచ్చితంగా, కఠినంగా అమలు చేస్తోంది. 10 ఏళ్ళు పూర్తయిన వాహనాలకు డీజల్ ను నింపరాదని బంకుల యజమానులను ఆదేశించింది. అలాగే 15 ఏళ్ళు నిండిన పెట్రోల్ వాహనాలకు నిషేధం అమలు చేసింది. పెట్రోల్, డీజీల్ బంకుల యజమానులు, ట్రాఫిక్ పోలీసులు చట్టం పకడ్బందిగ అమలుకు హుకుం ఆదేశించింది. ఇందు కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుంది. వాహన యజ మానులు ఆడ్డదారుల్లో డీజల్, పెట్రోల్ నింపుకోవటానికి అవకాశం లేకుండా చేసింది. ఢిల్లీలోనున్న దాదాపు 350 బంకుల్లో సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ద్వార వాహన నెంబరు ప్లేటుపై నున్న నెంబర్ ను గ్రహించి వాహన పుట్టు పూర్వోత్తరాలను రిమోట్స్ సెన్సింగ్ ద్వార్ తెలియజేస్తుంది. ఈ సమాచారాన్ని పెట్రోల్ బంకు నిర్వాహకులకు అదే సమయంలో ట్రాఫిక్, మోటారు ట్రాన్స్ పోర్టు అధికారులకు తెలియ పరుస్తుంది. ఈ సమాచారంతో వయస్సు మళ్ళిన వాహనాలు ఇక అక్కడ రోడ్ల పై తిరిగే పరిస్థితి లేదు. ఢిల్లీ ఎండ్ ఆప్ లైన్ (ఇ .ఓ . యల్ ) కొత్త చట్టం అమలుతో వాహన యజమానులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఏళ్ళ తరబడి తమ వాహనాలతో 10 అనుభంధం, అభిమానం, సెంటి మెంటు పెట్టుకున్నవారు మనస్సు అంతరంగాల్లో మధన పడుతున్నారు. ఢిల్లీ మహా నగరంలో దాదాపు 70 లక్షల వాహనాలు ఉంటాయని ఒక లెక్క. కాలం చెల్లిన వాహనాలు ఇందులో అనేకం. వీటిని వాహన యజమానులు ఢిల్లీ బయటి ప్రాంతాలకు వచ్చిన కా టికి వచ్చిందని అతి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. ఎంత తక్కవంటే ఒక ఉదాహరణ ఇటివల సోషల్ మీడియాలో వైరలవుతుంది. 84 లక్షల రూపాయల విలువైన రేంజ్ రోవర్ కారును కేవలం 2.50 లక్షలకు వాహన యజమాని అమ్మేశాడంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇక చిన్నా చితక వాహనాలకు అసలు విలువే లేదు. దేశ వ్యాప్తంగా 354 మిలియన్ల వాహనాలు 2025 మార్చి వరకు రిజిష్టరు అయ్యాయి. ఇందులో ప్రజారవాణ 4.32 మిలియన్ వాహనాలు ఉన్నాయి. ద్వి, త్రి చక్రమ వాహనాలున్నాయి. ప్రతిఏటా 5 శాతం దాదాపు 2 కోట్ల వాహనాలు పైబడి రిసేల్ అవుతున్నాయని అంచన. అంతేకాక ప్రతి ఏట 3 కోట్లు పై బడి అన్ని రకాల కొత్త వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయి. దేశంలో ఆత్యధిక వాహనాలున్న రాష్ట్రాంగా మహారాష్ట(12. 2 ) రికార్డు కెక్కగా ఆ తర్వాత స్థానాల్లో తమిళ నాడు(11 ), ఉత్తర ప్రదేశ్ (9.7 ), ఆంధ్ర ప్రదేశ్ (7.8 ) ఇక కర్నూలు జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ వరకు 17.09 లక్షల వాహనాలున్నట్ల గణాంక వివరాలను బట్టి తెలుస్తోంది. ప్రతిఏటా వాహా కొనుగోలు పెరుగుతోంది. ప్రజారవాణ బస్సులు, ఆటోలు వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాలు కొనుగోలు పెరుగుతూనే ఉంది. ద్విచక్ర వాహనాలు బైక్లు యువత విపరీతంగా కొనుగోలు చేస్తోంది. ఇబ్బడి ముబ్బడిగా షోరూమ్ వెలుస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సహితం ప్రతి ఒక్కరికి ద్విచక్ర వాహనాలు ఉన్నాయంటే అతి శయోక్తి కాదేమో అలాగే వ్యవసాయ పనుల కోసం ఇతరత్ర అవసరాలకు ట్రాక్టర్ల కొనుగోళ్ళు కూడా పెరిగిపోయాయి. ఢిల్లీ ఎండ్ ఆఫ్ లైన్ ( ఇ.ఓ .ఎల్) కొత్త చట్టంతో దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ, తరహాలోనే దశల వారిగా దేశంలో అమలు చేస్తారనే ప్రచారం ఉంది. ముందుగా కేంద్ర పాలిత ప్రాంతాలు, ఆ తర్వాత బాంబే, కలకత్త, మద్రాసు. మహా నగరాల్లో అమలులో కి రానుందని సమాచారం. అలాగే తెలంగాణలోని హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్లోని విశాఖ పట్టణం, విజయవాడ, తిరుపతి వంటి నగరాల్లో అమలులోకి రానుందని సమాచారం . అయితే ఇందుకు మరో పదేళ్లు పట్ట వచ్చని భావిస్తున్నారు. కర్నూలు జిల్లాలో ముఖ్యంగా కర్నూలు , నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు లలో వాహనాల రద్దీ పెరిగి పోయింది. ముఖ్యంగా ఎండకాలంలో వాహనాల రద్దీతో దుమ్ము, దూళితో ప్రజలు రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. అయితే చక్రం ప్రగతికి ప్రధానం అన్నట్లు రవాణా సంస్థ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి దోహదం చేస్తుంది. అయితే 10, 15 ఏళ్ళ కాల పరిమితితో వాహనాలను నిషేధించటం ఎంతవరకు సబబు అని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఈ నిర్ణయాల వల్ల కార్పొరేట్ సంస్థలు బాగుపడనున్నాయని విమర్శలువస్తు న్నాయి. పాత వాహనాలను నిరోధించి కొత్త వాహనాల కొనుగోలుకు ప్రోత్సహించటమేనని విమర్శకులు అంటున్నారు. వేలాది , లక్షలాది , కోట్ల రూపాయల వాహన వ్యాపారాన్ని పెంచు కోవటమేనని అంటున్నారు. రాను రాను పరిస్థితులు ఎలా మారనున్నాయో చూడాలి. అది ఢిల్లీ కే పరిమితం అవుతుందా లేక దేశవ్వం వ్యాప్తంగా విస్తరిస్తారా అనే విషయం కాలమే సమాధానం చెప్పాలి.





## భక్తులకు..సదుపాయాలు ఏర్పాటు చేయండి

**- శ్రావణమాస ఉత్సవాలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయండి**

**- ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ ఆదేశాలు**



**కౌతాళం, జూలై08, ప్రభాతవార్త;**

జూలై 25వ తేదీ నుంచి ఆగస్టు 23వ తేదీ వరకు జరిగే శ్రావణమాస ఉత్సవాల్లో ఉరుకుంద ఈరన్నస్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించాలని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆలయ ప్రాంగణంలో ఆయా శాఖల అధికారులతో సబ్‌కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ శ్రావణమాస వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూఊ ఉరుకుంద ఈరన్నస్వామివారిని దర్శించుకునేందుకు ఆంధ్ర నుంచే గాక కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, వాటికి మౌలిక సదుపాయాలైన తాగునీరు, బారికేడ్లు, విద్యుత్, శానిటేషన్, పార్కింగ్, బస్సు ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను కల్పించాలన్నారు. భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ఉత్సవ సమయంలో ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిపే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆలూరులో ఆపరేషన్ సేప్ క్యాంపస్ జోన్

**ఆలూరు రూరల్, జూలై 8, ప్రభాతవార్త :**



కరూ ్నలు జిల్లా ఎస్‌పి, పత్తికొండ డిఎస్‌పి ఆదేశాల మేరకు ఆలూరు సిఐ పర్యవేక్షణ లో ఆలూరులో ఆపరేషన్ సేప్ క్యాంపస్ జోన్ నిర్వహించారు. ఆలూరులోని పాఠశాలలు, కళాశాల పరిసర ప్రాంతాల్లోని పాన్‌షాపులు, బంకులలో డ్రగ్స్, గంజా, సిగిరెట్, తదితర వస్తువుల కొరకు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగంగా ధూమపానం చేసే వారిని పట్టుకుని జరిమానా విధించారు. ఆలూరులోని విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ తెలిపారు.

# సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ.. పూర్తి చేస్తాం..!

**: రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్**

**: జూలై మొదటివారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం**

**: శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**: కృష్ణమ్మ జలహారతి ఇచ్చిన గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల**



**ఆత్మకూరు, జూలై08, ప్రభాతవార్త:**

సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేసానని, జలాలే మన సంపద వాటితోనే రైతుల కష్టాలు తీరుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశం నిర్వహించారు.

**నిండిన ప్రాజెక్టును చూస్తే మనుసు ఆహ్లాదంగా ఉంది....** నా జీవితంలో ఈ రోజు చాల సంతోషకరమైన రోజు జూలై నెలలో శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలా మారిన శ్రీశైలం ప్రాజెక్టును చూస్తుంటే మనుసు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలిసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జల హారతి ఇచ్చా భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష ్ణమ్మకు హారతి ఇచ్చాను. నీటితో రాయలసీమ జలాశయాలన్ని కళకళాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215టిఎంసీల నింపొచ్చు. రోజుకు 17 టిఎంసీల చొప్పున వరదనీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ నిండిందని ఆయన చెప్పారు.

**గంగమ్మను పూజిస్తే కరువు ఉండదు...** భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల ్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద జలాలుంటే సంపద సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం శక్తిపీఠం మల్లికార్జునస్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. రతనాల సీమగా చేస్తానని చెపి ్ప ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం అన్నారు.

**మరో వారంలో జీడిపల్లికి నీళ్లు...** నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సాగు బాగుండాలంటే నీళ్లుండాలి. అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాదాన్యం ఇస్తున్నాం. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం ఐదేళ్లలో రూ.68వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. ఒక్క సీమలోని ప్రాజెక్టులకే రూ.12,500కోట్లు వెచ్చించాం. కానీ గత ప్రభుత్వం నా రాయలసీమ నా రాయలసీమ అని కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక్క హంద్రీనీవాకే రూ.3,890కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. 11వతేదినే ప్రారంభించి 15వతేదిన జీడిపల్లికి నీళ్ల తీసుకెళ్తాం.

**రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి...** నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా ఉమ్మడి రా ష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికి దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9ఏళ్లు సిఎంగా, 10ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర -1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విద్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృదాగా పోతున్నాయి. వాటిని సమర్దవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది.

**పోలవరం వల్లే సీమకు నీళ్లు...** 2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణ డెల్టాకు గోదావరి నీళ్లు 120 టిఎంసీలు వాడి ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. గోదావరి నుంచి 2వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీల ఏపి వాడుకున్నా. 100నుంచి 200 టీఎంసీల తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం.. ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు అని సిఎం వివరించారు. సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్.. సీమకు ఏం చేయాలో నా వద్ద బ్లూ ప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని విదంగా సీమలో రహదారి వ్యవస్థ ఉంది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమకు హార్టికల్చర్ హబ్‌గా మార్చుతాం. గతంలో సీమలో జొన్నలు, సజ్జలు, రాగులు తినేవారు. ఎన్టీఆర్ వచ్చాక రూ.2లకే కేజి బియ్యం ఇచ్చాక అందరు తెల్ల అన్నంకు అలవాటు పడ్డారు.

**పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం..** ప్రాదాన్యత క్రమంలో పెన్‌డింగులో ఉన్న ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాం. నదులు అనుసంధానం చేయాలి. వంశధార - పోలవరం, పోలవరం - బనకచర్లకు నీళ్లు రావాలి. అప్పుడు కృష్ణనదికి ఎక్కువ



నీళ్లు రాకపోయిన కరువు ఉండదు. తెలుగు గంగ, కేసి కేనాల్, ఎస్‌ఆర్‌బిసి, నగరి గాలేరు, హంద్రీనీవా కింద ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసాం.

**భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంంగా మార్చుకుందాం..** సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అదనంగా ఇవ్వాలంటే నీటి సంపద పెంచుకోవాలి. సాగునీటి సంఘాలు, డ్వాక్రా, విద్యా కమిటిలు నేను తీసుకొచ్చాను. రాష్ట్రంలో 6,047 సాగునీటి సంఘాలు, 267 పంపిణి కమిటిలు, 58 ప్రాజెక్టు కమిటిలు ఉన్నాయి. ఈ సంఘాలన్నింటితో త్వరలో అమరావతిలో సమావేశం నిర్వహిస్తాం. ఏం చేయాలో చెప్పి అధికారాలు, నిధులు సమకూర్చుతాం. చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, జలాశయాలు నుంచి వచ్చే నీళ్లన్ని వాడుకుంటాం.

**ప్రజలే ప్రత్యేక దేవుళ్లు...** రైతులు ముందుకొస్తే పిఎం కుసుమ్ పథకం కింద సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తాం. ఉత్పత్తి అయిన విద్యుత్‌లో రైతులు వినియోగించుకోగా మిగిలింది ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. నేను తెచ్చె ప్రతి విధానం ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికే జలాశయాలన్నీ నీళ్లతో నిండాలని పుష్కలంగా నీరు అందుబాటులో ఉండాలని మల్లికార్జునస్వామిని కోరుకుంటున్నా. పరోక్షంగా వరాలు ఇచ్చేది దేవుడు ప్రత్యేకంగా సహకరించేది ప్రజా దేవుళ్లు మంచి పనులకు కులం, మతం, ప్రాంతం అడ్డం రాకూడదు. ఏ ప్రభుత్వ విధానల వల్ల మీకు మంచి జరుగుతుందో చూసుకుని మద్దతుగా నిలిస్తే మీ పిల్లల భవిష్యత్ బాగుంటుంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

